బాపు కోసం బడా స్క్రీన్

కేసీఆర్ కోసం ఊరంతా ఏకమై

- **గజసింగవరంలో కేసీఆర్ ఇంటర్వ్యూను వీక్షించిన గ్రామస్తులు**

కోనరావుపేట: మల్కపేటలో కేసీఆర్ ప్రోగ్రాంను వీక్షిస్తున్న చల్మెడ, నేతలు

గంభీరావుపేట, ఏప్రిల్ 23 : ఓ ఛానల్‌లో మంగళవారం రాత్రి వచ్చిన బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బాపు కేసీఆర్ ఇంటర్వ్యూను గ్రామస్తులందరూ ఒకేచోట తిలకించేందుకు గంభీరావుపేట మండలం గజసింగవరంలో ఊరంతా ఏకమై నడి బొడ్డున బడా స్క్రీన్ ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇంటర్వ్యూను ఆసక్తిగా చూశారు. గతంలో రాష్ట్రం కోసం కేసీఆర్ చేసిన పోరాటం, పదేళ్లు అధికారంలో ఉండి అందించిన పాలన, ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ప్రస్తుతం ఎదురవుతున్న వైఫల్యాలపై కేసీఆర్ స్వయంగా చెప్పిన మాటలు వింటూ 'అవును అది నిజమే కదా' అంటూ గ్రామస్తులు అక్కడ ఒకరినొకరు అభిప్రాయం పంచుకున్నారు.

కోనరావుపేట, ఏప్రిల్ 23: మండలంలోని మల్కపేట గ్రామంలో కేసీఆర్ ఇంటర్వ్యూను వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావుతో పాటు పలువురు నేతలు టీవీలో ఆసక్తిగా వీక్షించారు. ఇక్కడ ఎంపీపీ చంద్రయ్యగౌడ్, సింగిల్ విండో చైర్మన్లు నర్సయ్య, రామ్మోహన్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, నేతలు న్యాలకొండ రాఘవరెడ్డి, వంశీకృష్ణారావు తదితరులు ఉన్నారు.

హోంగార్డుల సేవలు భేష్

పోలీస్ సిబ్బందికి రెయిన్ కోట్లు అందజేస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 23 (నమస్తే తెలంగాణ) : హోంగార్డులు అందిస్తున్న సేవలను ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రశంసించారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో హోంగార్డులకు రెయిన్‌కోట్లు, యూనిఫాంలు, రాయితీ హెల్త్ కార్డులు, ట్రాఫిక్ పోలీసులకు కూలింగ్ గ్లాసులు, వాటర్ బాటిళ్లు అందజేసి మాట్లాడారు. సిబ్బంది సంక్షేమానికి పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. అప్రమత్తంగా ఉండి విధులు నిర్వర్తించాలని, అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. వర్షాకాలం లో సిబ్బందికి రెయిన్‌కోట్స్ ఎంతో ఉపయోగపడుతాయన్నారు. అదనపు ఎస్పీ చంద్రయ్య, హోంగార్డు ఆర్ఐ రమేశ్, హెడ్‌కానిస్టేబుల్ రవీందర్ పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, శ్రీ కమ్మరి సతీష్ S/o గట్టయ్య, వృత్తి బిజినెస్, వయస్సు 38, నివాసము H.No. 20-3-149, విద్యానగర్, గోదావరిఖని (M), రామగుండం, (D) పెద్దపల్లి, రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, సబ్ జిల్లా పెద్దపల్లి పరిధిలోని పెద్దపల్లి జిల్లా రాఘవాపూర్ గ్రామకంఠంలోని ఆర్.సి.సి. కప్పు గల ఇంటి నెం. 4-114, విస్తీర్ణము 293.33 చదరపు గజములు, సరియగు 245.26 చదరపు మీటర్ల స్థలములో (20) సంవత్సరముల క్రితం నిర్మించబడిన 464.00 చదరపు అడుగుల ఆర్.సి.సి కప్పు మరియు 40.0 చదరపు అడుగుల ఆర్.సి.సి. టాయిలెట్స్ గల ఇంటికి ప్లాను జత పరిచిన ప్రకారము హద్దులు, లోకల ఈ హద్దులు.

తూర్పు : కె. నగేష్ గారి ఇల్లు
పడమర : డి. నర్సింగం గారి ఇల్లు
ఉత్తరం : 33'-0" గ్రామపంచాయితి రోడ్
దక్షిణం : సి.సి. రోడ్

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్షయింట్ మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ గోదావరిఖని వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (5) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వనితాలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్. 6K. Ph: 9640258899, 9640468899.
NT-311831-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

చెట్లు నరికివేతపై సెస్‌కు జరిమానా

బోయినపల్లి, ఏప్రిల్ 23: కోరెంలో రహదారి పక్కన అనుమతి లేకుండా చెట్లు నరికినందుకు సెస్ అధికారులకు జరిమానా చెల్లించాలని మంగళవారం కోరెం సెక్రెటర్ రవి నోటీస్ జారీ చేశారు. కోరెం నుంచి బూర్గుపల్లి వెళ్లే రహదారిలో హరితహారం చెట్లు ఏపుగా పెరిగి ప్రజలకు ప్రయాణీకులకు ఆహ్లాదాన్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వారం రోజుల క్రితం సెస్ అధికారులు అనుమతి, గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా బూర్గుపల్లి గ్రానైట్ విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ స్తంభాలు వేసి విద్యుత్ తీగలు లాగారు. అప్పుడు కార్యదర్శి నోటీస్ జారీ చేసినప్పటికీ ఆదివారం సెలవు రోజులో సెస్ అధికారులు విద్యుత్ స్తంభాలు వేశారు. ఇప్పుడు మళ్లీ రెండోసారి కూడా చెట్లు కొట్టి విద్యుత్ స్తంభాలు వేయడంతో ఇంతకు ముందు కొట్టిన చెట్లకు జరిమానా రూ.9544 చెల్లించాలని నోటీస్ జారీ చేశారు. మళ్లీ చెట్లు కొట్టినా, విద్యుత్ స్తంభాలు వేసినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని రెండోసారి సెస్ ఏఈఈకి కార్యాలయంలో నోటీసు అందించారు.

లాకర్ మీద పడి ఒకరికి గాయాలు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 23: మండల కేంద్రంలోని ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు లో కొత్తగా లాకర్‌ను తీసుకెళ్తుండగా ఓ వ్యక్తి మీద పడటంతో కుడికాలు విరిగింది. ఈ ఘటన మంగళవారం చోటు చేసుకున్నది. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన పరమేశ్వర్, మరికొంత మంది బ్యాంకు ప్రవేశ మెట్లపై కట్టెలు పెట్టి పైకి నెడుతుండగా, కట్టెలు జారి రెండు టన్నుల బరువున్న లాకర్ పరమేశ్ కుడికాలుపై పడింది. జేసీబీని తెప్పించి లాకర్‌ను తీయించారు. కుడికాలు విరిగిపోవడంతో క్షతగాత్రుడిని సిరిసిల్ల ఏరియా హాస్పిటల్‌కు తరలించారు.

అంగన్‌వాడీలో వార్షికోత్సవం

రుద్రంగి, ఏప్రిల్ 23: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధ్యాయులు వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల నృత్యాలు అలరించాయి. ఇక్కడ అంగన్‌వాడీ ఉపాధ్యాయులు గడప జ్యోతి, కొమురె మంజుల, సరిత, అనసూయ, కవిత, శారద, రజిత, వసంత, సునీత ఉన్నారు.

బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడి మృతి

వేములవాడ రూరల్, ఏప్రిల్ 23: వేములవాడ రూరల్ మండలం బాలరాజుపల్లి గ్రామంలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు నాగుల బాలయ్య (58) గుండెపోటుతో మృతి చెందినట్లు మండలాధ్యక్షుడు గొస్కుల రవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ, రోజులాగే పనిచేసి ఇంటికి వచ్చిన బాలయ్య రాత్రి గుండెపోటు రావటంతో మృతి చెందాడు. బాలయ్యకు భార్య, పిల్లలున్నారు.

ఎన్నిక

చందుర్తి, ఏప్రిల్ 23 : చందుర్తి గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా లోలపు శేఖర్ ఎన్నికయ్యారు. మున్నూరు కాపు సంఘ కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా తోట శంకర్, ప్రధాన కార్యదర్శిగా రాచర్ల రాంప్రసాద్, కోశాధికారిగా మధును సంఘ సభ్యులు ఎన్నుకున్నారు.

అగ్రహారంలో మంత్రి పొన్నం పూజలు

వేములవాడ రూరల్, ఏప్రిల్ 23: వేములవాడ మండలం అగ్రహారం శ్రీ హనుమాన్ ఆలయంలో హనుమాన్ జయంతి, రథోత్సవం కనుల పండువగా జరిగింది. మంగళవారం స్వామివారిని రవాణాశాఖ బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించుకొని పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

వస్త్ర తయారీలో నాణ్యత పాటించాలి

- **కలెక్టర్ అనురాగ్ జయంతి**
- **సిరిసిల్ల టెక్స్‌టైల్స్ పార్కులోని మరమగ్గాల పరిశీలన**

సిరిసిల్ల టెక్స్‌టైల్స్ పార్కులోని మరమగ్గాలపై తయారవుతున్న యూనిఫాం వస్త్రాల తయారీని పరిశీలిస్తున్న కలెక్టర్ జయంతి

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 23 (నమస్తే తెలంగాణ) : విద్యార్థులకు అందించే యూనిఫాం వస్త్రాల తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. సిరిసిల్ల టెక్స్‌టైల్స్ పార్కులోని మరమగ్గాలపై తయారవుతున్న ఆర్‌వీఎం బట్ట తయారీని మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, యూనిఫాం వస్త్రాలకు వినియోగించే దారం నుంచి మొదలుకుని వస్త్ర ఉత్పత్తుల వరకు నాణ్యతపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గడువులోగా యూనిఫాం వస్త్రం ఉత్పత్తి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో చదివే విద్యార్థుల కోసం 1,15,816 యూనిఫాంలు కుట్టించనున్నట్లు తెలిపారు. యూనిఫాం డ్రెస్ కుట్టడం వల్ల 768 మందికి ఉపాధి లభిస్తుందన్నారు. వీటి బాధ్యత మహిళా సంఘాలకు అప్పగించినట్లు చెప్పారు. ఆయన వెంట చేనేత జౌళిశాఖ అధికారులు అశోక్‌రావు, సాగర్, డీఆర్డీవో శేషాద్రి, డీఈవో రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

నేరెళ్ల పీహెచ్‌సీని సందర్శించిన కలెక్టర్

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 23: తంగళ్లపల్లి మండలం నేరెళ్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ అనురాగ్ జయంతి సందర్శించారు. ఈ సందర్భంగా దవాఖానలో ఓపీతోపాటు రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. గత నెలలో జరిగిన ప్రసూతి కేసులపై అడుగగా, 23 నమోదయ్యాయని తెలిపారు. ఆయన వెంట జిల్లా వైద్యాధికారి సుమన్‌మోహన్ రావు, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో రజిత, ప్రోగ్రాం ఆఫీసర్ ఉమాదేవి, డీడీఎం కార్తీక్, మెడికల్ ఆఫీసర్ రేఖ, ఎంఎల్ హెచ్‌సీ ప్రియదర్శని ఉన్నారు.

లారీ లోడ్ లెటర్లు ప్రజల కోసమే..

- **వినోద్‌కుమార్ రాస్తేనే అభివృద్ధి జరిగింది**
- **ఇచ్చంపల్లి ప్రాజెక్టు లేఖపై సంజయ్ అభ్యంతరమెందుకు చెప్పలె**
- **'బండి'కి ఆ లేఖ వాపసుకు ఒత్తిడి తెచ్చే దమ్ముందా?**
- **బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు**

ఎల్లారెడ్డిపేటలో ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతున్న తోట ఆగయ్య, కొండూరి రవీందర్‌రావు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 23: వినోద్‌కుమార్ లారీ లోడ్ లెటర్లు రాసింది ప్రజల కోసమేనని.. ఆయన రాసిన లేఖల వల్లే అనేక ప్రాజెక్టులు, పర్యావరణ అనుమతులు, నీటి పారుదల అనుమతులు, రైల్వే అనుమతులు వచ్చి అభివృద్ధి జరిగిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పేర్కొన్నారు. అప్పటి ఎంపీ వినోద్‌కుమార్ లారీ లోడ్ లెటర్లు రాయడం తప్ప చేసిందేమీలేదని.. ఇటీవల ఎంపీ సంజయ్ చేసిన వ్యాఖ్యలపై ఎల్లారెడ్డిపేటలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మండిపడ్డారు. ఇచ్చంపల్లి వద్ద మరో బరాజ్ నిర్మాణం చేసేందుకు ఈ నెల 15న రాష్ట్రాలకు కేంద్రం రాసిన లేఖతో తెలంగాణను ఎడారి చేసే కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. ఇలాంటి నిర్ణయంపై కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఎందుకు అభ్యంతరం వ్యక్తం చేయలేదని మండిపడ్డారు. తెలంగాణ అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే ఆ లేఖ వాపసుకు ఒత్తిడి తీసుకువచ్చే దమ్ము బండి సంజయ్‌కి ఉందా అని వారు ప్రశ్నించారు. సంజయ్ ఎంపీగా తెలంగాణ అభివృద్ధి కోసం చేసిన విజ్ఞప్తులేమిటి, సమ్మక్క సారక్క, సీతారామ ప్రాజెక్టుకు అనుమతుల గురించి ఏం చేస్తున్నారో ప్రజలకు తెలుపాలన్నారు. వినోద్‌కుమార్ కరీంనగర్‌లో ఐదెకరాల స్థలం ఇచ్చి తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, కొండగట్టు ఆలయ అభివృద్ధికి ఆయన తీసుకున్న చొరవను భక్తులు మరిచిపోలేరని గుర్తు చేశారు. అలవిగాని హామీలను ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను అరిగోస పెడుతున్నదని విమర్శించారు. ఇక్కడ సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, జడ్పీ టీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక, సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, పీఏసీస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు కొండ రమేశ్‌గౌడ్, నమిలికొండ శ్రీనివాస్, పిల్లి కిషన్, గన్నమనేని సుధాకర్‌రావు, సిరికొండ నాగరాజు తదితరులు ఉన్నారు.

వేసవి క్రీడల క్యాంపుల నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్, ఏప్రిల్ 23: తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వారి ఆర్థిక సహకారంతో డీవైఎస్‌వో ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో 10 వేసవి క్రీడల క్యాంపుల నిర్వహణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని డీవైఎస్‌వో అజ్మీరా రాందాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సిరిసిల్లలో మే 1 నుంచి 31 వరకు క్యాంపు నిర్వహణకు ఉత్సాహవంతులైన జాతీయ, సీనియర్, పీడీ టీచర్స్ వారు సాధించిన ప్రగతి వివరాలను జతపరిచి దరఖాస్తు చేసుకోవాలన్నారు. కోచ్‌లకు గౌరవ వేతనం ఇస్తామని వెల్లడించారు. శిక్షణ సామగ్రిని సమకూరుస్తామని తెలిపారు. శిక్షణ శిబిరంలో పాల్గొనే క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందిస్తామన్నారు. ఆసక్తిగల వారు ఈ నెల 27 సాయంత్రం 5.00 గంటల్లోగా కలెక్టర్ కార్యాలయం రెండో అంతస్తు రూమ్ నం. 19 లోగల జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి కార్యాలయములో దరఖాస్తులు అందజేయాలన్నారు. వివరాలకు 94402 39783, 90594 65889, 75692 07411 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

సర్వసభ్య సమావేశం వాయిదా

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 23: కోరం లేకపోవడంతో సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఎంపీపీ పిల్లి రేణుక తెలిపారు. మంగళవారం సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీలు ఎవరూ హాజరు కాకపోవడంతో సమావేశం వాయిదా వేసినట్లు ఎంపీడీవో సత్తయ్య చెప్పారు.

చేనేత కళాకారుడికి సన్మానం

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 23: భద్రాద్రి సీతమ్మకు చీర నేసిన సిరిసిల్లకు చెందిన చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్‌ను మంగళవారం తంగళ్లపల్లిలోని రామాలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆలయ కమిటీ సభ్యులు జలగం ప్రవీణ్, లింగాల భూపతి, సుద్దాల శ్రీనివాస్ గౌడ్, అంకారపు మహేశ్, చుక్క శేఖర్, ఇటికాల మహేందర్, తదితరులు ఉన్నారు.

గురుకుల పాఠశాలకు ఎంపికైన

చిన్నారులకు అభినందన

చిన్నారులను అభినందిస్తున్న కల్వకుంట్ల గోపాల్‌రావు

ముస్తాబాద్, ఏప్రిల్ 23 : మండలంలోని మోహినికుంట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదివిన 17 మంది విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపికవడంపై మాజీ సర్పంచ్ కల్వకుంట్ల వనజ, రైతుబంధు మాజీ అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్‌రావు పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. పాఠశాలలో మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. మాజీ సర్పంచ్ వనజ గోపాల్‌రావు చేతుల మీదుగా విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు పంపిణీ చేశారు. ఇక్కడ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ స్రవంతి, ప్రధానోపాధ్యాయులు బాపురెడ్డి అంజిరెడ్డి, ఉపాధ్యాయులు లక్ష్మణ్ గౌడ్, హసీన, గిరీష, అంగన్వాడీటీచర్ లత ఉన్నారు.

విద్యార్థులకు సన్మానం

చందుర్తి, ఏప్రిల్ 23: చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో గురుకుల పాఠశాలలో సీట్లు సాధించిన 11 మంది విద్యార్థులను మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎడ్ల కిషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సన్మానించారు. ఇక్కడ జడ్పీటీసీ నాగం కుమార్, యువకులు ఉన్నారు.

గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రానివ్వద్దు

- **డీపీవో వీర బుచ్చయ్య**

బోయినపల్లి, ఏప్రిల్ 23 : గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రానివ్వవద్దని డీపీవో వీర బుచ్చయ్య కోరారు. మంగళవారం బోయినపల్లి మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఏ గ్రామంలో కూడా తాగునీటి ఎద్దడి రాకుండా కార్యదర్శులు ముందుగా ప్రణాళికలు తయారు చేసుకుని ఆ మేరకు గ్రామాలకు ప్రజలకు తాగునీరు అందేలా చూడాలని కోరారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్మూలనపై కూడా ప్రత్యేక దృష్టి సారించి పారిశుధ్య నిర్మూలనకు కృషి చేయాలని చెప్పారు. కంపోస్ట్ షెడ్ల నిర్వహణ సక్రమంగా చేయాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో జయశీల, ఎంపీవో గంగాతిలక్ ఉన్నారు.

కేక్ కట్‌చేసి.. కోడె మొక్కు చెల్లించి..

- **ఘనంగా చల్మెడ జన్మదిన వేడుకలు**

రాజన్నకు కోడెమొక్కు చెల్లించుకుంటున్న జడ్పీ చైర్‌పర్సన్ అరుణ, నాయకులు

వేములవాడ, ఏప్రిల్ 23: వేములవాడ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు జన్మదిన వేడుకలు మంగళవారం వేములవాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. రాజన్న ఆలయంలో కోడె మొక్కు చెల్లించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దర్గా వద్ద చాదర్ సమర్పించారు. జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ మాట్లాడుతూ, లక్ష్మీనరసింహారావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు మరింత సేవ చేయాలని వేములవాడ రాజన్నను కోరుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి, గొస్కుల రవి, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, జోగిని శంకర్, సిరిగిరి రామచందర్, నరాల శేఖర్, గోలి మహేశ్, నాయకులు పొలాస నరేందర్, మాదాడి గజానందరావు, లైశెట్టి మల్లేశం, వెంగళ శ్రీకాంత్ గౌడ్, జడల చిన్న శ్రీనివాస్, హింగె కుమార్, రాంబాబు, వెంకట్ రెడ్డి, అక్రమ పాషా, అసాద్, బాబా, పోతు అనిల్, భాస్కర్, మహేశ్, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

వేములవాడ రూరల్ , ఏప్రిల్ 23: వేములవాడ మండలం మారుపాక నందికమాన్ వేడుకల్లో జడ్పీటీసీ మ్యాకల రవి, ఎంపీపీ బూర వజ్రమ్మ, సెస్ డైరెక్టర్ హరిచరణ్‌రావు, ఎంపీటీసీ ఆర్‌సీరావు, మాజీ సర్పంచ్ రాజేశం, వెంకటరమణ, లక్ష్మారెడ్డి ఉన్నారు.

కోనరావుపేట, ఏప్రిల్ 23: మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జరిగిన వేడుకల్లో ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య గౌడ్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్య, జిల్లా సెస్ వైస్‌చైర్మన్ తిరుపతి, సింగిల్ విండో వైస్ చైర్మన్ భూంరెడ్డి, మండలాధ్యక్షుడు దేవయ్య ఉన్నారు. కోనరావుపేట యువజన విభాగం మండలాధ్యక్షుడు జీవన్‌గౌడ్ అన్నదానం చేశారు.

చందుర్తి, ఏప్రిల్ 23 : మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఇక్కడ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, ఎంపీపీ బైరగోని లావణ్య, ఎంపీ అభ్యర్థి సతీమణి బోయినపల్లి మాధవి, కేడీసీసీబీ డైరెక్టర్ జలగం కిషన్ రావు, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, వైస్ ఎంపీపీ అబ్రహం, మాజీ ఏఎంసీ చైర్మన్లు దప్పుల అశోక్, ఏనుగుల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ పెంటయ్య, ఈర్లపల్లి రాజు ఉన్నారు.

రుద్రంగి, ఏప్రిల్ 23 : మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ఆవరణలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు దయ్యాల కమలాకర్ ఆధ్వర్యంలో ఎంపీపీ గంగం స్వరూపా రాణి, సెస్ డైరెక్టర్ గంగారాం, మండలాధ్యక్షుడు తిరుపతి, నాయకులు చల్మెడ జన్మదిన కేక్ కట్ చేశారు. ఇక్కడ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంటెరెడ్డి, నాయకులున్నారు.

వినోద్‌కుమార్‌తోనే అభివృద్ధి

- **బోయినపల్లి వినోద్ కుమార్ సతీమణి డాక్టర్ మాధవి**



రుద్రంగిలో వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న ఆయన సతీమణి మాధవి, ఎంపీపీ, సెస్ డైరెక్టర్, బీఆర్ఎస్ నాయకులు

రుద్రంగి, ఏప్రిల్ 23 : నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌తోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన సతీమణి మాధవి అన్నారు. మంగళవారం రుద్రంగి మండల కేంద్రంలో ఉపాధిహామీ కూలీలతోపాటు తండాల్లో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామాల్లో ప్రజల సమస్యలు శాశ్వతంగా పరిష్కారం కావాలంటే బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీగా బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఐదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. ఆరు గ్యారెంటీల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, 100 రోజులు దాటిన పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగం స్వరూపారాణి, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేగావత్ తిరుపతి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు దయ్యాల కమలాకర్, బీఆర్ఎస్ నాయకులు, గంగం మహేశ్, మంచె రాజేశం, చెప్యాల గణేశ్, మాడిశెట్టి ఆనందం, గొల్లెం నర్సింగ్, కొడగంటి శ్యామ్, పూదరి శ్రీనివాస్, బాబా, కర్ణవత్తుల దేవేందర్, దయ్యాల నారాయణ, అల్లూరి గంగారెడ్డి, కాదాసు లక్ష్మణ్, ప్రశాంత్, గంగాధర్, గంగారెడ్డి, మల్లేశం, నరేశ్, మోహన్‌తోపాటు నాయకులు పాల్గొన్నారు.

చందుర్తి ఏప్రిల్ 23: ఎన్నికల ప్రచారంలో భాగంగా బీ ఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ గెలుపును కాంక్షిస్తూ ఆయన సతీమణి డాక్టర్ మాధవి మంగళవారం చందుర్తి మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ప్రధాన కూడళ్లలో ఓటు అభ్యర్థిస్తూ వినోద్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, వినోద్ కుమార్‌ను ఆశీర్వదించి గెలిపిస్తే నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇక్కడ ఎంపీపీ బైరగోని లావణ్య, మాజీ సర్పంచ్ చెన్నమనేని స్వయంప్రభ, మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, వివిధ అను